క్లుప్తంగా

మంత్రి సురేష్ నిధులతో బోరు



బోరును ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

పుల్లలచెరువు: రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ నిధులతో పుల్లలచెరువు ఎస్సీ పాలెంలో మంచినీటి బోరు ఏర్పాటు చేశారు. ఎస్సీ పాలెంలో మంచినీటి సమస్యపై మంత్రి సురేష్ దృష్టికి తీసుకు రావడంతో స్పందించిన ఆయన బోరు ఏర్పాటు చేశారు. శుక్రవారం మంచి నీటి బోరును మండల కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఎంపీపీ వెంకటయ్య, జెడ్పీటీసీ వాగ్యానాయక్, ఎంపీటీసీ రాములు, మంత్రి పీఆర్వో శ్రీనివాసరావు, నాయకులు రఘు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మంత్రి కారుమూరితో గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల భేటీ



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న డిస్ట్రిబ్యూటర్లు

మార్కాపురం: రాష్ట్రంలో గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని పౌరసరఫరాల శాఖామంత్రి కారుమూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారని ఏపీ స్టేట్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పీఎల్పీ యాదవ్ తెలిపారు. తమ అసోషియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రిని తాడేపల్లిలో కలిసి వినతి పత్రాన్ని ఇవ్వగా సానుకూలంగా స్పందించారని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనాథరెడ్డి, ఉపాధ్యక్షుడు శరత్, మహిళా ఉపాధ్యక్షురాలు సాధన, రాష్ట్ర కార్యదర్శి సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

గిద్దలూరు రూరల్: అటవీ శాఖ అమరవీరుల త్యాగాలు మరువలేనివని అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ వైవీ నరసింహారావు అన్నారు. రాష్ట్ర అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం సందర్భంగా స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో అమరవీరుల స్థూపం వద్ద శుక్రవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో భాగంగా వారి ప్రాణాలను సైతం పోగొట్టుకున్న వారిని మనం స్మరించుకోవడం అదృష్టంగా భావించాలన్నారు. రేంజి ఆఫీసర్లు జీవన్‌కుమార్, కుమార్‌రాజు, సౌజన్య, మధుప్రియాంక, డిప్యూటీ రేంజి ఆఫీసర్లు వంశీ కృష్ణ, రంగారెడ్డి, రాజశేఖర్‌గౌడ్, శ్రీనివాసులు, బాలాజీ నాయక్, ఎఫ్ఎస్ఓలు, ఎఫ్‌బీఓలు, ఏబీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏరియా వైద్యశాలలో సదరం క్యాంప్

గిద్దలూరు రూరల్: పట్టణంలోని ఏరియా వైద్యశాల ఆవరణలో శుక్రవారం ఆర్థో వైద్య నిపుణుడు అశోక్ ఆధ్వర్యంలో సదరం క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రం ఒంగోలు వెళ్లనివ్వకుండా స్థానికంగానే సదరం క్యాంప్ నిర్వహించి అర్హులకు సర్టిఫికెట్లు అందించేందుకు వెసులుబాటు ఉంటుందన్నారు. అనారోగ్యానికి గురై ప్రభుత్వం నుంచి పింఛన్ పొందేందుకు సదరం క్యాంప్ సర్టిఫికెట్లు దోహదపడతాయని తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ భవాని, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

● తక్షణమే స్పందించిన 108 సిబ్బంది

దర్శి: ఎదురెదురుగా వస్తున్న మోటారు సైకిళ్లు ఢీకొన్న ప్రమాదంలో తీవ్రగాయాలైన ఇద్దరిని 108 సిబ్బంది వెంటనే స్పందించి ఆస్పత్రికి తరలించిన సంఘటన మండలంలోని శేషంవారిపాలెం వద్ద శుక్రవారం జరిగింది. వివరాలు.. పి.గురవయ్య, సానె అంజిలు స్నేహితులు. శేషంవారిపాలెం నుంచి దేవవరం బైకుపై వెళ్తున్నారు. మార్గంమధ్యలో ఏలియా అనే యువకుడి మోటారు సైకిల్ ఢీకొని ఇద్దరూ కింద పడిపోయారు." గురవయ్యకు కుడి కాలు విరిగింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఈఎంటీ గౌస్‌బాషా, పైలెట్ జానీ బాషాలు క్షతగాత్రులకు సంఘటన స్థలంలోనే ప్రథమ చికిత్స చేసి దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు రిఫర్ చేశారు.

రేపు కంభంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

కంభం: పట్టణంలోలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ నరసయ్య శుక్రవారం తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

50 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు

ముండ్లమూరు: మారెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం 50 మంది గర్భిణులకు ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారి మధుశంకర్ మాట్లాడుతూ గర్భవతిగా ఉన్న సమయంలో రక్తం తక్కువగా ఉంటుందన్నారు. క్రమం తప్పకుండా మందులు వాడాలని చెప్పారు. డాక్టర్ ప్రవీణ్‌కుమార్, హెచ్ఈ రాజు పాల్గొన్నారు.



కురిచేడు: వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్



పుల్లలచెరువు: పల్లెనిద్ర చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కంభంలో మాట్లాడుతున్న ఎంపీపీ తులశమ్మ

పల్లెల అభివృద్ధి జగన్‌కే సాధ్యం

● డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్

కురిచేడు: దేశానికి పల్లెలు పట్టుగొమ్మలని, వాటి అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డికే సాధ్యమైందని దర్శి శాసనసభ్యుడు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా ఆయన స్థానిక గ్రామ సచివాలయం -2లో శుక్రవారం సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని నిర్మించిన ఘనత జగన్‌మోహనరెడ్డిదేనన్నారు. 75 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఏ ప్రభుత్వమూ చేపట్టని విధంగా పథకాలు చేపట్టి వాటిని నేరుగా లబ్ధిదారులకు గ్రామ వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది ద్వారా చేర్చి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారని కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సామాజిక స్వేచ్ఛ గురించి పోరాడారని, నేడు మన రాష్ట్రంలో చేసి చూపించారని పేర్కొన్నారు. ఇలాంటి అభివృద్ధి చేసిన వ్యక్తిని మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసుకుంటే మన జీవితాలు మారతాయని తెలిపారు. ప్రజల అవసరాలను అడగకుండా గ్రహించి వాటిని ప్రజలకు అందించిన మహోన్నత వ్యక్తి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అని దర్శి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కేసనపల్లి నాగేశ్వరరావు తెలిపారు. మాజీ సర్పంచ్ ఆవుల వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి మరో 30 సంవత్సరాలు వైఎస్ జగన్‌మోహనరెడ్డి పాలన అవసరముందని, దర్శికి మద్దిశెట్టి అవసరముందని పేర్కొన్నారు. ఎస్సీ సెల్ కన్వీనర్ దేవప్రసాద్, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ షేక్ సైదా, దర్శి ఏఎంసీ వైస్ చైర్మన్ కండె గంగయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వైవీ సుబ్బయ్య, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, ఎంపీటీసీ బుల్లం వెంకటనర్సయ్య మాట్లాడారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన పార్టీ పతాకాన్ని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ఆవిష్కరించారు. ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, ఎంపీటీసీ కానాల శివారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నిమ్మకాయల రాజయ్య, పడమరగంగవరం, కల్లూరు సర్పంచ్‌లు కాసు భాస్కరరెడ్డి, నక్కా రామకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ కాశయ్య, మాజీ జెడ్పీటీసీ వరికూటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బండి వెలిగండ్లలో..

దర్శి: అసాధ్యాలను సుసాధ్యం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పాలించడంలో సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి అద్భుతాలు సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని బండి వెలిగండ్ల సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యేకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి బోర్డును ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామంలో సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి అనే చర్చ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిందన్నారు. గతంలో చంద్రబాబు పాలనకు ఇప్పటి జగన్ పాలనకు తేడాను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. చంద్రబాబు జన్మభూమి కమిటీలను పెట్టి ప్రజల సొమ్మును దోచుకుని తన కార్యకర్తలకు దోచి పెట్టి రాష్ట్రాన్ని అవినీతి ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని చెప్పారు. ఎంపీపీ సుధాఅచ్చయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ షకీలా అమీన్‌బాషా, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ బత్తినేని వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, కౌన్సిలర్ వీసీరెడ్డి, వై.వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, వై.వెంకట్రావు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: అభివృద్ధి–సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇచ్చిందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య అన్నారు. బేస్తవారిపేట సచివాలయం–2లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగాలన్నా, పార్టీలకు, కులమతాలకు అతీతంగా అందాలన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలు అమలు చేసే పార్టీనే గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల వాల్‌పోస్టర్‌ను, బస్టాండ్ ఆవరణలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ బి.వెంకటరాజు, మండల ఉపాధ్యక్షులు డి.ఖాజామీయా, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పెరుమారెడ్డి ఈశ్వరరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు డి. బాలరంగయ్య, ఎంపీడీఓ శారద, సర్పంచ్ తండ్రి బుద్దుల ప్రేమానంద్ పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి అన్నారు. స్థానిక తాళ్లూరు–2 సచివాలయం పరిధిలో శుక్రవారం దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ ఎడమకంటి వెంకటేశ్వరరెడ్డి, గ్రామ సర్పంచ్ చార్లెస్ సర్జన్, సొసైటీ అధ్యక్షుడు యాడిక యలమందారెడ్డి, కుమ్మిత జయరామిరెడ్డి, సర్పంచ్‌లు పోశం సుమలతా శ్రీకాంత్‌రెడ్డి, వలి, బ్రహ్మారెడ్డి, కేవీ పాలెం జేసీఎస్ విష్ణు, ఎంపీడీఓ కె.యుగకీర్తి, ఎంఈఓ సుబ్బయ్య, ఏఓ ప్రసాదరావు, కోఆప్షన్ సభ్యులు కరిముల్లా పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని మండల సచివాలయ కన్వీనర్ బి.ఓబులరావు అన్నారు. మండలంలోని కె.ఎస్.పల్లె–2 సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని కొంగలవీడు రోడ్డులో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం పట్టణ సచివాలయ కన్వీనర్ ఈశ్వర్‌నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈఓఆర్డీ చెన్నారావు, కార్యదర్శులు, నియోజకవర్గం అధ్యక్షుడు యర్రం వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

పెద్దారవీడు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి సీఎంను చేయడమే లక్ష్యమని జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్దగురవయ్య అన్నారు. మండలంలో బద్వీడుచెర్లోపల్లి సచివాలయం పరిధిలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జెండాను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రం అందజేశారు. సర్పంచ్ కంచర్ల చెన్నమ్మ, ఎంపీటీసీ ముడమంచు రాజమ్మ, మండల సచివాలయ కన్వీనర్ ఏర్వ వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ మూల లక్ష్మీరెడ్డి, మాజీ ఎంపీటీసీ మూల రమాదేవి, గ్రామ సచివాలయ కన్వీనర్లు బొచ్చు వెంకటేశ్వరరెడ్డి, ముడమంచు శంభయ్య, పార్టీ నాయకులు కంచర్ల కేశయ్య, సుబ్బయ్య, మాడుగుల వెంకటేశ్వరరెడ్డి, వల్లెల ఈశ్వరరెడ్డి, రమణారెడ్డి, ఎంపీడీఓ రాజ్‌కుమార్, పీఎస్ బాల కోటయ్య, వీఆర్వో ఆవుల వెంగళరెడ్డి పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్ అన్నారు. శుక్రవారం స్థానిక సచివాలయం –2 పరిధిలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాలకు చెందిన పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నవరత్నాల పథకాన్ని సీఎం అమలు పరుస్తున్నారని, ఈ పథకాలతో అర్హత ఉన్న ప్రతి ఒక్క కుటుంబం లబ్ధి పొందిందని, తిరిగి జగన్‌మోహన్‌రెడ్డినే సీఎంగా చేసుకోవాలన్న తాపత్రాయంతో ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు. ముందుగా డిస్ ప్లే బోర్డును అధికారులు, నాయకులు ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి గడప గడపకు వెళ్లి పథకాల గురించి వివరించారు. ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సచివాలయాల మండల కన్వీనర్ ఎస్.జబీవుల్లా, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, రైతు సంఘ నాయకుడు వై.వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీవో నాగేశ్వరప్రసాద్ పాల్గొన్నారు.

పుల్లలచెరువు: అంబేడ్కర్ కలలుగన్న సామాజిక న్యాయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో అమలుతున్నందున రాష్ట్రంలో పేదలంతా సంతోషంగా ఉన్నారని మండల పార్టీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలోని సచివాలయం–2 పరిధిలో నోడల్ అధికారి శరత్‌బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం టౌన్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ మూడు నుంచి నాలుగు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం 5వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ నిధులు, జెండాను, పలు అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో సంక్షేమ పథకాలు రావాలంటే అధికారులు, నాయకుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, కానీ జగనన్న ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా పథకాలు వర్తింపజేసిన విషయాన్ని గుర్తు చేశారు. మార్కాపురంలో రూ.400 కోట్లకు పైగా నిధులతో మెడికల్ కళాశాల నిర్మాణంలో ఉందని, ప్రజలందరికీ మెరుగైన వైద్యం త్వరలోనే అందుతుందన్నారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయాన్ని ప్రభుత్వ నిధులు రూ.3 కోట్లతోపాటు దాతలు ఇచ్చిన రూ.11 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, కౌన్సిలర్ ఎం.శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ రవిచంద్ర, కమిషనర్ గిరికుమార్, డీఈ సుభానీ, స్థానిక నేతలు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

పొదిలి రూరల్: ప్రజా సంక్షేమం, రాష్ట్ర ప్రగతి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందని మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పొదిలి మండలంలోని తలమళ్లలో వై ఏపీ నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తలమళ్ల సచివాలయ పరిధిలో డీబీటీ ద్వారా రూ.17,76,22,576, నాన్ డీబీటీ ద్వారా రూ.4,41,59,971, అభివృద్ధి పనుల ద్వారా రూ.283.98 లక్షలు, మొత్తం రూ..25.09 కోట్లు ప్రజలకు చెందాయని వివరించారు. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే వైఎస్ జగన్‌తోనే సాధ్యమన్నారు.

కార్యక్రమంలో సర్పంచ్ తెల్లమేకల సుబ్బమ్మ, నియోజకవర్గ వ్యవసాయ సలహా మండలి సభ్యులు కె.సుబ్బారావు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజలకు మరింత చేరువగా..

మార్కాపురం రూరల్: మండలంలోని రామచంద్రాపురంలో కొండేపల్లి ఎంపీటీసీ కుందురు మల్లారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిని వివరించే ఫ్లెక్సీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్ గురు బ్రహ్మం, బోగేం లక్ష్మయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ పాందుగుల శ్రీనివాసులరెడ్డి, మండల కన్వీనర్ సత్యనారాయణ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు అన్నపురెడ్డి చిన్న ఆంజనేయరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయం ఖాయం

కొనకనమిట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని మునగపాడు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పార్లపల్లి సిద్దానబీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. గ్రామంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల ఆశీస్సులతో మళ్లీ వైఎస్సార్ సీపీ విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెద్ద వెంకటరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గర్రె శ్రీనివాసులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమం

తర్లుపాడు: రాష్ట్రంలోని ప్రతి పేదకుటుంబాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమం ద్వారా ఆదుకున్నారని ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని చెన్నారెడ్డిపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ చెన్నారెడ్డిపల్లి సచివాలయ పరిధిలో 18 కోట్ల రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించినట్లు వివరించారు. సొసైటీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మురారీ, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, ఎంపీడీఓ నరసింహులు, ఈఓఆర్డీ అమరేశ్వరరావు, ఎంఈఓ 2 ఎ.సుబ్బారావు, సర్పంచ్ మురారి సుబ్బమ్మ, ఎంపీటీసీ వెంకటయ్య, స్థానిక నాయకులు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మార్కాపురం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

సచివాలయం–2 పరిధిలో లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా అందజేసిన సంక్షేమ బోర్డును పార్టీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి గడప గడపకు వెళ్లి వారికి అందిన సంక్షేమ పథకాలను వివరించి బుక్‌లెట్ అందజేశారు. రాత్రి పుల్లలచెరువులో వైఎస్సార్ నాయకులు పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టరు. డీఎల్‌డీవో సాయికుమార్, ఎంపీడీవో మరియదాసు, కార్యదర్శి బాలునాయక్, మంత్రి సురేష్ పీఆర్వో శ్రీనివాసరావు, పీఏసీఎస్ డైరెక్టర్ రఘు, సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు, ఎంఎల్‌ఓ వాసు, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు పాల్గొన్నారు.

దొనకొండ (కురిచేడు): మహిళా సాధికారత, సామాజిక న్యాయం వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వంలోనే అమలు జరిగిందని ఎంపీపీ ఉషారాణి మురళి పేర్కొన్నారు. స్థానిక గ్రామ సచివాలయం–2 ప్రాంగణంలో శుక్రవారం సర్పంచ్ గ్రేస్ రత్నకుమారి అధ్యక్షతన జరిగిన ఏపీకి జగనే ఎందుకు సీఎం కావాలి అనే కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జెడ్పీటీసీ సుధాకర్, జేసీఎస్ కన్వీనర్ జి.పోలయ్య, వైస్ ఎంపీపీ కోటిరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, మండల కన్వీనర్ నారపురెడ్డి, ఎంఎల్‌ఓ మార్టిన్ పాల్గొన్నారు.

రాచర్ల: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ అన్నారు. మండలంలోని కాలువపల్లె సచివాలయం–2 పరిధిలో మా నమ్మకం నువ్వే జగన్.. కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. కాలువపల్లె సర్పంచ్ మీనిగ నారాయణమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు పగడాల దేవి, శ్రీరంగం, జేసీఎస్ మండల కన్వీనర్ బెల్లం నాగిరెడ్డి, వైస్ ఎంపీపీ చిట్టెం ఎలీశమ్మ, వైఎస్సార్ సీపీ మండల సీనియర్ నాయకుడు సూర పాండురంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

ముండ్లమూరు: రాష్ట్రంలో అవినీతి రహిత పాలన కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఆంధ్రప్రదేశ్‌కి అవసరమని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని పసుపుగల్లు సచివాలయం వద్ద శుక్రవారం రాత్రి వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంటే ప్రజల కోసమే అనే నినాదంతో సీఎం పరిపాలన సాగిస్తున్నట్లు పేర్కొన్నారు. నాడు–నేడుతో గ్రామాల్లో రూపురేఖలు మారాయన్నారు. జగనన్నను వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే మరో 25 ఏళ్లు తిరుగుండదన్నారు. సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ జెస్సీ నాలుగన్నరేళ్ల జగనన్న పాలనలో గ్రామానికి రూ.26 కోట్ల లబ్ధి చేకూరినట్లు పథకాల వారీగా చదివి వినిపించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ మేడికొండ జయంతి, సర్పంచ్ బాల సుందరరావు, ఎంపీటీసీ పెద అంజయ్య, వైస్ ఎంపీపీ వేముల పద్మావతి జానకిరామయ్య, నాయకులు అన్నపురెడ్డి భిక్షాలరెడ్డి, పాలెపోగు డగ్లస్, మిల్లర్ బుజ్జి, జనమాల పిచ్చయ్య పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

కంభం: పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. రాష్ట్రానికి జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమాన్ని కందులాపురం–3 సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వహించారు. బుక్‌లెట్‌లను ఆవిష్కరించిన అనంతరం కందులాపురం కాలనీలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మరో మారు జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎంపీడీఓ ప్రసాద్‌బాబు, జెడ్పీటీసీ కొత్తపల్లి జ్యోతి, సర్పంచ్‌లు బత్తుల తిరుపాలమ్మ (రజని), పల్నాటి బోడయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, ఉప సర్పంచి ఖాసిం, చేగిరెడ్డి ఓబుల్ రెడ్డి, సబ్బసాని సాంబశివారెడ్డి, ఆనంద్, రఫీ, నాగరాజు, హుస్సేన్‌బాషా, కటికల భాస్కర్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

ఎఫ్ఏ కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం చేస్తున్న నాయకులు

దొనకొండ (కురిచేడు): ఇటీవల మృతిచెందిన ఫీల్డ్ అసిస్టెంటు శాంతకుమారి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని కాకర్ల కృష్ణారెడ్డి అందజేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిల ఆదేశాల మేరకు అందజేసినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. తనవంతుగా రూ.10 వేలు, డీలర్ వెంకట సుబ్బయ్య రూ.5 వేలను శాంతకుమారి కుటుంబానికి అందజేశారు. సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్నకుమారి, ఎంపీటీసీ అజయ్, మండల సచివాలయ కన్వీనరు గుంటు పోలయ్య, సచివాలయ కన్వీనర్లు వెంకట సుబ్బయ్య, ముజాహిద్, రహమత్, గఫూర్ పాల్గొన్నారు.

అక్రమ లేఔట్లకు దారి లేదు

గిద్దలూరు రూరల్: స్థానిక నంద్యాల రోడ్డులో టిడ్కో గృహాల పక్కన జగనన్న కాలనీ నుంచి కొందరు ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా వేసిన లేఔట్ ప్లాట్లకు దారి లేదని స్థానిక తహసీల్దార్ డి.సీతారామయ్య తేల్చి చెప్పారు. మోడంపల్లె రెవెన్యూ పరిధిలో కొందరు వ్యవసాయ భూములు కొనుగోలు చేసి ల్యాండ్ కన్వర్షన్ చేయకుండానే అక్రమంగా ప్లాట్లు వేసి జగనన్న కాలనీ నుంచి రోడ్డు మార్గం ఏర్పాటు చేసుకోవడంపై తహసీల్దార్, కమిషనర్ వై.రామకృష్ణయ్యలు తమ సిబ్బందితో సహా వెళ్లి అక్రమ లేఔటు ప్లాట్లను శుక్రవారం పరిశీలించారు. తహసీల్దార్ మాట్లాడుతూ అక్రమ లేఔట్ వేయడమే కాకుండా జగనన్న కాలనీ నుంచి వారి ప్లాట్లకు వెళ్లేందుకు మార్గం ఏర్పాటు చేసుకోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా లేఔట్ వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. ల్యాండ్ కన్వర్షన్ లేకుండా వేసిన ప్లాట్లను కొనుగోలు చేసి ఇబ్బందులు పడకుండా ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీఆర్‌ఓలు వైపీ రంగయ్య, స్వర్ణలత ఉన్నారు.

ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం

తర్లుపాడు: మండలంలోని కేతగుడిపి ఎస్సీ కాలనీలో ఎఫర్ట్ సంస్థ ఆర్థిక సాయంతో నూతన ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు స్థానిక సర్పంచ్ దూదేకుల పెద్దమస్తాన్ శుక్రవారం ప్రారంభించారు. తాగునీటి సమస్యను సంస్థ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన వెంటనే మంజూరు చేసిన ఎఫర్ట్ సంస్థ ఫౌండర్ జేవీ మోహన్‌రావును అభినందించారు.

వైద్య సేవలు అభినందనీయం


● ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్



వైద్యురాలిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి: జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. దర్శి నియోజకవర్గంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో వైద్యులను శుక్రవారం సన్మానించారు. ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం దేశంలోనే సంచలనం సృష్టించిందన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఇంటింటికీ వైద్యం అందించిన గొప్ప వ్యక్తిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారని చెప్పారు. సీఎం పాలనను చూసి ఇతర రాష్ట్రాలు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నాయని చెప్పారు. ఎంపీపీ సుధా అచ్చయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ షకీలా అమీన్ బాషా, కౌన్సిలర్‌లు మేడం మోహన్‌రెడ్డి, వీసీ రెడ్డి, తుళ్లూరి బాబూరావు, వైద్యులు కిరణ్మయి, యాతం సురేఖ, శ్రీనివాసులు, ప్రవీణ్, సక్రూనాయక్, బ్లెస్సీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్



ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని నటరాజ్ సెంటర్‌లో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని సబ్ కలెక్టర్ సేతు మాధవన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ కోసం తొలుత కేటాయించిన 43 సెంట్లు, అనంతరం కేటాయించిన 51 సెంట్ల స్థలాన్ని ఆయన పరిశీలించి వివరాలను తహసీల్దార్ వేణుగోపాలరావును అడిగి తెలుసుకున్నారు. ఆర్ఐ.నాగేశ్వరరావు, సర్వేయర్ లత పాల్గొన్నారు.

56 మందికి నేత్ర శస్త్రచికిత్సలు



శస్త్ర చికిత్సకు బయల్దేరిన వృద్ధులు

కురిచేడు: గత నెలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో శస్త్రచికిత్సలు గుర్తించిన 56 మందిని శుక్రవారం శంకర నేత్రవైద్యశాలకు పంపినట్లు ఆప్తాల్మిక్ అసిస్టెంట్ బీజేఎస్ హెరాల్డ్ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ప్రవీణ్ నేతృత్వంలో వారిని శంకర నేత్రాలయానికి బస్సులో పంపినట్లు తెలిపారు. నేత్ర శస్త్రచికిత్సలు చేసి కళ్లజోళ్లు అందించనున్నట్లు వైద్యాధికారి ప్రవీణ్ తెలిపారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు

ముండ్లమూరు: గ్రామాల్లో విద్యుత్ వినియోగదారులు విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగం ఎస్ఈ ఎం.ఆల్ఫాన్స్ హెచ్చరించారు. గ్రామాల్లో దాడుల అనంతరం శుక్రవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఈ కరీం ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో 40 మంది అధికారులు, 80 మంది సిబ్బందితో కలిసి 3250 విద్యుత్ సర్వీసులను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. తనిఖీల్లో అధిక లోడ్ వాడుతున్న 29 మందిని గుర్తించి 89 వేల అపరాధ రుసుం విధించినట్లు పేర్కొన్నారు. అనుమతించిన కేటగిరీ కాకుండా ఇతర కేటగిరిలు వాడుతున్న 14 మందిని గుర్తించి వారికి రెండు లక్షల 37 వేలు జరిమానా విధించామన్నారు. మీటరు లేకుండా విద్యుత్ వాడుతున్న ఐదుగురికి రూ.5 వేల అపరాధ రుసుం విధించామన్నారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడుతూ రెండో సారి పట్టుబడితో అరెస్టు చేస్తామని హెచ్చరించారు. విద్యుత్ అక్రమ వాడకంపై ప్రజలు నేరుగా వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. 83310 19980 నంబర్‌కు నేరుగా సమాచారం ఇవ్వవచ్చని ఎస్ఈ వివరించారు.



మాట్లాడుతున్న విద్యుత్ శాఖ విజిలెన్స్ ఎస్ఈ అల్ఫాన్స్